# సంగ్రహణాత్మక మదింపు-3

## తరగతి - 10 - సాంఘిక శాస్త్రం - పేపర్-I

## తెలుగు మీడియం

| | | |
|---|---|---|
| కాలము : 2 గం॥ 45 ని॥ | పార్టు - A & B | గరిష్ఠ మార్కులు : 40 |
| కాలము : 2 గం॥ 15 ని॥ | పార్టు - A | గరిష్ఠ మార్కులు : 30 |

**సూచనలు :**
1. ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు వ్రాయడానికి 2.30 గంటలు కేటాయించ బడింది.
2. పార్టు-A ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు వ్రాయాలి.
3. పార్టు-A ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమవెంట తీసుకెళ్ళవచ్చు.
4. Map మరియు Part-B (బిట్‌పేపర్) లను జవాబుపత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

### సెక్షన్ - I

**సూచనలు :**
1. క్రింది నాలుగు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానములు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు $4 \times 1 = 4$ మార్కులు

1. విచక్షణ లేకుండా జరుగుతున్న అడవుల నరికివేత భూగోళం వేడెక్కడానికి దోహదం అవుతోంది. గ్లోబల్ వార్మింగ్ కు దారితీస్తున్న ఏవేని రెండు మానవ కార్యకలాపాలను రాయండి.

2. కరవు నివారణకు ప్రజలు, ప్రభుత్వం కలిసి చేపట్ట గలిగిన ఏవైనా రెండు కార్యక్రమాలను రాయండి.

3. 1900 తో పోలిస్తే ప్రస్తుతం మనదేశంలో గత దశాబ్ద కాలంలో మరణాల శాతం తగ్గింది. దీనికి గల ప్రధాన కారణాలేమిటి అని నీవు భావిస్తున్నావు?


4. నర్మద నదిని గురించి ఒక ప్రజా ఉద్యమం మొదలైంది. దీని ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి?

### సెక్షన్ - II

**సూచనలు :**
1. క్రింది ఐదు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 2 మార్కు $5 \times 2 = 10$ మార్కులు

5. హిమాచల్ ప్రదేశ్‌లోని మాదిరిగా మన రాష్ట్రంలో కూడా పాఠశాల విద్యా విప్లవం చేపట్టి మెరుగైన అక్షరాస్యతను సాధించడానికి ఏవైనా నాలుగు అంశాలను పేర్కొనండి?

6. ఈక్రింది గ్రాఫ్‌ను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.




A. పైన ఇచ్చిన గ్రాఫ్ లో 1991, 929 అనే సంఖ్యలు ఏ విషయం తెలుపుతున్నాయి?


B. భారతదేశంలో స్త్రీల పట్ల వివక్షత దశాబ్దాలుగా కొనసాగుతూనేఉంది. అని అనడానికి ఆధారం ఏమిటి?

7. ఈ క్రింది పట్టికలోని సమాచారం ఆధారంగా కమ్మీ చిత్రాన్ని (Bar Graph) గీయండి. మీరు గమనించిన అంశాలు వ్రాయండి?

| సంవత్సరం | సాగు విస్తీర్ణం (మిలియన్ హెక్టార్లలో |
|---|---|
| 1950 | 120 |
| 1960 | 130 |
| 1970 | 140 |
| 1980 | 140 |
| 1990 | 140 |
| 2000 | 140 |
| 2010 | 140 |

8. మనం మధ్యాహ్న భోజన సమయంలోను, పెళ్ళిళ్ళు వంటి సందర్భాలలోను ఆహార వృధాను గమనిస్తున్నాము. వీటిని అరికట్టడానికి ఒక కరపత్రం తయారుచేయండి.

9. క్రింద ఇవ్వబడిన పటాన్ని పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి.




పీడనం, ఋతుపవనాలు

i) ఏ ఋతుపవనాల వల్ల భారతదేశంలో ఎక్కువ వర్షపాతం సంభవిస్తుంది?

ii) హిందూ మహాసముద్రంలో అల్పపీడనం ఏ నెలలో ఏర్పడును?

## సెక్షన్ - III

**సూచనలు :** 1. క్రింది నాలుగు ప్రశ్నలకు జవాబులు రాయండి.

2. ఈ ప్రశ్నలకు అంతర్గత అవకాశం (Internal Choice) కలదు.

3. ప్రతి ప్రశ్నకు 4 మార్కు. $4 \times 4 = 16$ మార్కులు

10. హిమాలయాలు భారత శీతోష్ణస్థితిని, తద్వారా భారతదేశ వ్యవసాయాన్ని ఏవిధంగా ప్రభావితం చేస్తున్నాయో వివరించండి.

(లేదా)

గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు వలన వెళ్ళడానికి కారణాలు ఏమిటి? ఇలా వలస వెళ్ళిన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలేవి?

11. "వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలను అందరూ కోరుకుంటారు. కానీ ఈ రంగంలోని ఉపాధి అవకాశాలు చాలా నిదానంగా పెరుగుతున్నాయి. ఫలితంగా, అధిక శాతం మందికి అవ్యవస్థీకృత రంగంలో ఉద్యోగాలు తప్పించి మరో దారి లేదు."

ప్ర : అవ్యవస్థీకృత రంగం కన్నా వ్యవస్థీకరణ రంగం మెరుగైనదని అనుకుంటున్నారా? మీ అభిప్రాయం తెల్పండి?

(లేదా)

"నీళ్ళు అన్నవి ప్రవహించే ఉమ్మడి వనరు అని గుర్తించే చట్టాలు, నియమాలు అవసరం. తాగునీళ్ళకు మొదటి స్థానం ఇవ్వటంతోపాటు పొందటమనేది మానవహక్కు. భూగర్భజలాల వినియోగంపై పంచాయితీరాజ్ సంస్థలకు నియంత్రణ ఉండాలి."

ప్ర : భూగర్భజలాల సక్రమ వినియోగానికి కేవలం ప్రభుత్వ చట్టాలు, నియంత్రణలు సరిపోతాయని నీవు భావిస్తున్నావా? ఎలాంటి చర్యలు చేపట్టాలని నీవు కోరుకుంటున్నావు?

12. ప్రస్తుతం పట్టణీకరణ వలన ఎదురవుతున్న సవాళ్ళను పేర్కొని, నివారణా మార్గాలను సూచించండి.

(లేదా)

"ప్రపంచీకరణ వల్ల భారతదేశంలో అనేక అతిపెద్ద కంపెనీలు ప్రయోజనం పొందగా చిన్న ఉత్పత్తిదారులు, కార్మికులు చాలా సమస్యలను ఎదుర్కొన్నారు." న్యాయమైన ప్రపంచీకరణ ద్వారా అందరూ ప్రయోజనం పొందడానికి నీవు ఎటువంటి సూచనలు చేస్తావు?

13. ఇవ్వబడిన భారతదేశ Outline పటంలో ఈక్రింది వానిని గుర్తించుము.

1. నైఋతి ఋతుపవనాలు మొదట ప్రవేశించే రాష్ట్రం
2. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం గల నగరం
3. భారత ప్రామాణిక కాల రేఖాంశం.
4. థార్ ఎడారిలో గల నది?

(లేదా)

క్రింది పేరా గ్రాఫ్‌లో గీతగీయబడిన వాటిని భారతదేశ పటంలో గుర్తించండి?

హిమాలయనదులు, జీవనదులు. ఇవి మూడు ముఖ్యమైన నదీ వ్యవస్థల క్రిందికి వస్తాయి. అవి <u>గంగా, సింధు,</u> బ్రహ్మపుత్ర. ద్వీపకల్ప నదులు జీవనదులు కావు. ద్వీపకల్ప నదులలో <u>గోదావరి</u> నది పెద్దది. ఇది మహారాష్ట్రలోని <u>పశ్చిమ కనుమల</u>లో పుడుతుంది.

# సంగ్రహణాత్మక మూల్యాంకనము-3

## మాదిరి ప్రశ్నాపత్రము - సాంఘిక శాస్త్రం పేపర్-I

## తరగతి - 10

**కాలము : 2 గం॥ 45 ని॥** **పార్టు - A & B** **గరిష్ఠ మార్కులు : 40**

**కాలము : 30 ని॥** **పార్టు - B** **గరిష్ఠ మార్కులు : 10**

| సామర్థ్యాలు | విషయావగాహన | పా.చ. వ్యాఖ్యానించండి | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన ప్రశ్నించటం | పట నైపుణ్యాలు | ప్రశంస సున్నితత్వం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్న నంబర్లు | 1, 3, 4, 5, 10<br>Part B: 14-27 | 11 | 6, 7<br>Part-B: 28, 29, 30, 31 | 12 | 9, 13 | 2, 9<br>Part B: 32, 33 | |
| మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

**సూచనలు :** 1. సరిఅయిన జవాబును ఎన్నుకొని వాటికెదురుగా ఉన్న అక్షరాన్ని A, B, C మరియు D లలో ఒకదానిని CAPITAL LETTERS ద్వారా బ్రాకెట్‌నందు గుర్తించుము.

2. ప్రతి ప్రశ్నకు $^1/_2$ మార్కు కేటాయించడమైనది.
3. కొట్టివేతలు, దిద్దడం వంటివి పరిగణనలోకి తీసుకోబడవు.
4. అన్ని ప్రశ్నలకు సమాధానము యివ్వవలెను.

## సెక్షన్ - IV

**సూచనలు :** 1. ప్రతి ప్రశ్నకు $^1/_2$ మార్కు. $20 \times ^1/_2$ = 10 మార్కులు

14. తూర్పు కనుమలలో భాగం కానివి ( )

A) నల్లమల కొండలు B) కార్డమమ్ కొండలు C) శేషాచలం కొండలు D) పాలకొండలు

15. క్రింది వానిలో ఏది సరిఅయినది ( )

A) వేరువేరు వ్యక్తులకు వేరువేరు అభివృద్ధి లక్ష్యాలు ఉంటాయి.

B) అభివృద్ధి లక్ష్యాలు ఎల్లప్పుడు ఒకదానికి ఒకటి అనుసరించి ఉంటాయి.

C) అభివృద్ధి లక్ష్యాలు ఎల్లప్పుడు ఒకదానికి ఒకటి వ్యతిరేకంగా ఉంటాయి.

D) పైవేవి సరిఅయినవి కావు.

16. క్రమబద్ధమైన ఉపాధి ఇక్కడ కనిపిస్తుంది. ( )

A) అవ్యవస్థీకృత రంగం B) వ్యవస్థీకృత రంగం C) ప్రైవేటు రంగం D) పైవన్నీ

17. భారతదేశ శీతోష్ణస్థితికి సంబంధించి క్రింది వానిలో సరిఅయిన వాక్యాలేవి? ( )

1) దక్షిణ భారతదేశం ఉష్ణమండలంలో ఉంది.

2) భారతదేశ శీతోష్ణస్థితి ఋతుపవనాల వలన గణనీయంగా ప్రభావితమౌతుంది.

3) పశ్చిమ విక్షోభాలు ఉత్తర భారతదేశంలో వర్షపాతానికి కారణమౌతాయి.

A) 1 మాత్రమే సరియైనది B) 1, 3 సరియైనవి

C) 1, 2 సరియైనవి D) అన్నీ సరియైనవే

18. మే నెలలో కూడా చల్లని వాతావరణము కలిగిన ప్రదేశం ( )

I) సిమ్లా II) ముంబాయి III) డెహ్రాడూన్ IV) కోల్‌కత్తా

A) I, II B) III, IV C) I, III D) I, IV

19. జతపరచుము : ( )

1. 2011 సం॥లో స్త్రీల అక్షరాస్యత శాతం (a) 82.14

2. 2011 సం॥లో పురుషుల అక్షరాస్యత శాతం (b) 74.04

3. 2011 సం॥లో దేశ అక్షరాస్యత శాతం (c) 65.46

A) 1-b, 2-c, 3-a B) 1-c, 2-a, 3-b C) 1-c, 2-b, 3-a D) 1-a, 2-b, 3-c

20. 2013 సం॥లో భారతప్రభుత్వం జారీ చేసిన జాతీయ ఆహారభద్రత చట్టంలోని అంశం కానిది ( )

A) తక్కువ ఆదాయం గల కుటుంబంలో ప్రతీ వ్యక్తికి సబ్సిడీ ధరకు 5 కిలోల ఆహారధాన్యాలు ఇవ్వడం

B) అత్యంత పేదలకు 35 కిలోల ఆహారధాన్యాలు ఇవ్వడం

C) 6–14 సం॥ పిల్లలకు మధ్యాహ్నం భోజనం పెట్టడం

D) ఆహారధాన్యాల నిల్వకోసం గిడ్డంగులు నిర్మించడం

21. ఈక్రింది వాక్యాలలో సరిఅయినది ( )

I. భారతదేశం నుండి ప్రతి సంవత్సరము పశ్చిమ ఆసియాకు 3 లక్షల కార్మికులు వలస వెళ్ళుచున్నారు.

II. పశ్చిమ ఆసియాకి వలస వెళ్ళుచున్న కార్మికులలో అయిదింట ముగ్గురు కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందినవారు.

A) I మాత్రమే సరిఅయినది B) II మాత్రమే సరిఅయినది

C) I, II సరిఅయినవి D) I, II సరిఅయినవి కావు

22. క్రిందివానిలో సరిఅయిన జత కానిది ( )

A) రాచెల్‌కార్సన్ – సైలెంట్‌స్ప్రింగ్ B) చిప్‌కో ఉద్యమం – ఉత్తరాఖండ్

C) సేంద్రీయరాష్ట్రం – ఆంధ్రప్రదేశ్ D) సర్దార్ సరోవర్ – నర్మదానది

23. గ్రామాలలోని కుటీర పరిశ్రమలకు సంబంధించి క్రిందివానిలో నిజం కానిది ( )

A) రైతులు వారి ఆదాయాన్ని పెంచుకోవడం

B) కుటుంబసభ్యుల సహకారం తీసుకోవడం

C) ఉత్పత్తి ఇంటిలోనే జరగడం

D) వారి స్వంత వినియోగం కోసం మాత్రమే ఉత్పత్తిచేయడం

24. పర్యావరణ శుద్ధి చేసే విధి దీనిని సూచిస్తుంది ( )

A) వ్యవసాయానికి అవసరమైన వనరులు అందించడం

B) వ్యర్థాలను శుద్ధిచేసి ప్రమాద రహితముగా చేయడం

C) పారిశ్రామిక రంగానికి అవసరమయిన ముడిసరుకులను అందించడం

D) వ్యర్థాలను విడుదల చేయుట

25. ప్రపంచీకరణ ఫలితం ( )

A) దేశాల మధ్య పోటీ తగ్గడం B) చిన్న ఉత్పత్తిదారులు లాభాలు పొందటం

C) దేశాల మధ్య సంబంధాలు పెరగడం D) వస్తువులు అందుబాటులో లేకపోవడం

26. క్రిందివానిలో ప్రజా పంపిణీ వ్యవస్థతో సంబంధము కలది ( )

A) స్వయం సహాయక బృందాలు B) బ్యాంకులు

C) రైతుబజారు D) చౌకధరల దుకాణము

27. ఒక దేశాభివృద్ధికి కొలబద్దగా చూపదగిన మెరుగైన అంశం ( )

A) తలసరి ఆదాయం B) స్థూలదేశీయోత్పత్తి C) మానవ అభివృద్ధి సూచిక D) అక్షరాశ్యతా శాతం

క్రింది పట్టికను పరిశీలించి 28–31 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.

*పట్టిక : 2013 లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు*

| దేశం | తలసరి ఆదాయం, డాలర్లలో | ఆయు: ప్రమాణం సంవత్సరాలలో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

28. పై పట్టిక ఆధారముగా ఏ దేశం యొక్క ఆయుఃప్రమాణము పాకిస్థాన్‌కు సమానముగా ఉంది ( )
A) భారతదేశము B) శ్రీలంక C) నేపాల్ D) మయన్మార్

29. శ్రీలంకతో పోల్చినపుడు భారతదేశం ఏ అంశములో వెనుకబడి ఉంది ( )
A) ఆయుఃప్రమాణము B) తలసరి ఆదాయము
C) మానవాభివృద్ధి సూచిక D) అన్ని అంశాలలో

30. అతి తక్కువ తలసరి ఆదాయము గల దేశము ( )
A) శ్రీలంక B) నేపాల్ C) పాకిస్థాన్ D) భారతదేశము

31. మానవాభివృద్ధిలో బంగ్లాదేశ్‌తో సమానముగా ఉన్న దేశము ( )
A) భారతదేశము B) మయన్మార్ C) పాకిస్థాన్ D) నేపాల్

32. నీ దగ్గర ఎక్కువ ఆహారనిల్వలు ఉన్నాయి. ఆ సమయములో కరువు సంభవిస్తే నీవు బాధ్యత గల పౌరుడిగా ఏమి చేస్తావు ( )
A) మరిన్ని ఆహారధాన్యాలను కొని నిల్వ ఉంచుకుంటాను.
B) నాదగ్గర ఉన్న ఆహారధాన్యాలను అధిక ధరలకు అమ్ముతాను.
C) సహాయము చేయమని ప్రభుత్వానికి లేఖ రాస్తాను.
D) మిగులుఉన్న ఆహారనిల్వలను అవసరము అయిన వారికి అందజేస్తాను.

33. భూగర్భజలాల వెలికితీత, వినియోగముపై సామాజిక నియంత్రణ అన్నది ముఖ్యమైన విషయము. ఈ దిశగా ప్రజలు తీసుకోవలసిన చర్యలు ( )

A) సాగునీటికి అనుమతి లేనిదే బోరుబావులు త్రవ్వరాదు.

B) నీటిని అధికముగా తీసుకొనే చెరకు వంటి పంటలు పండించరాదు.

C) సాగు, తాగు నీటిని పొదుపుగా వాడాలి

D) పైవన్నీ